## తెలుగు కళా సమితి, కువైట్ వారిచే 28 అక్టోబరు న జరుగు పిల్లల పోటీలకు

## సుమతి శతకము లో పద్యములు

1) అల్లుని మంచితనంబు,
గొల్లని సాహిత్య విద్య, కోమలి నిజమున్ ,
బొల్లున దంచిన బియ్యము,
దెల్లని కాకులును లేవు తెలియుము సుమతీ

2) ఉత్తమగుణములు నీచున
కెత్తెఱగున గలుగ నేర్చు; నెయ్యెడలం దా
నెత్తిచ్చి కరఁగి పోసిన
నిత్తడి బంగారమగునె యిలలో సుమతీ?

3) ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా;
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాఁడు నేర్పరి సుమతీ

4) ఎప్పుడు దప్పులు వెదకెడు
నప్పురుషుని గొల్వఁగూడ దది యెట్లన్నన్
సర్పంబు పడగ నీడను
గప్ప వసించిన విధంబు గదరా సుమతీ

5) ఎప్పుడు సంపద కలిగిన
నప్పుడు బంధువులు వత్తు రది యెట్లన్నన్
తెప్పలుగ జెఱువు నిండిన
గప్పలు పదివేలు చేరుఁ గదరా సుమతీ

created using
BCL easyPDF
Printer Driver

6) ఏఱకు మీ కసుగాయలు,
దూఱకు మీ బంధుజనుల దోషము సుమ్మీ,
పాఱకు మీ రణమందున,
మీఱకు మీ గురువు నాజ్ఞ మేదిని సుమతీ

7) కమలములు నీటఁ బాసిన
కమలాప్తుని రశ్మి సోకి కమలిన భంగిన్
తమ తమ నెలవులు దప్పిన
తమ మిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ

8) కూరిమి గల దినములలో
నేరము లెన్నఁడును గలుగ నేరవు మఱి యా
కూరిమి పిరసంబైనను
నేరములే తోఁచు చుండు సిక్కము సుమతీ

9) కొఱ గాని కొడుకు బుట్టిన
కొఱ గామియె కాదు, తండ్రి గుణములఁ జెఱచున్
చెఱకు తుద పెన్ను బుట్టిన
జెఱకున తీపెల్లఁ జెఱచు సిద్ధము సుమతీ

10) చీమలు పెట్టిన
పుట్టలు పాముల కిరపైనయట్లు పామరుఁడు దగన్
హేమంబుఁ గూడబెట్టిన
భూమీశుల పాలఁ జేరు భుపిలో సుమతీ

11) తలనుండు పిషము ఫణికిని,
పెలయంగాఁ దోఁక నుండు వృశ్చికమునకున్ ,

created using
BCL easyPDF
Printer Driver

తల తోఁక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ

12) పరనారీ సోదరుఁడై,
పరధనముల కాసపడక, పరులకు హితుఁడై,
పరులు దనుఁ బొగడ నెగడక,
పరు లలిగిన నలుగ నతఁడు పరముఁడు సుమతీ!

13) లావుగలవాని కంటెను
భావింపఁగ నీతిపరుఁడు బలవంతుండౌ
గ్రావంబంత గజంబును
మావటివాఁడెక్కినట్లు మహిలో సుమతీ!

14) వినఁదగు నెవ్వరుఁ జెప్పిన
వినినంతనె వేగ పడక వివరింపఁదగున్
కని కల్ల నిజము దెలిసిన
మనుజుఁడె పో నీతి పరుఁడు మహిలో సుమతీ

15) సిరి తా వచ్చిన వచ్చును
సలలితముగ నారికేళ సలిలము భంగిన్,
సిరి తాఁ బోయినఁ బోవును
కరి మ్రింగిన వెలగ పండు కరణిని సుమతీ

created using
BCL easyPDF
Printer Driver